# పెన్నేటి కతలు

—రామకృష్ణారెడ్డి

## అయ్యావారంటే ఆయినే!

ఊళ్ళో పెద్దోళ్ళ లెక్కం బడి వర్సరామయ్య బాగా 'సెర్దగా పిల్లోళ్ళకు సదువుజెప్పేనాడు'. అయ్యవారంటే ఆయినే! పొద్దన్నే బల్లోకి వొచ్చేతప్పుడు సందెడు సింతబ్రరలు మోసుకోని తెస్తే, మాపిటేలై బడి యిడ్చేతలికి అయన్నీ పూసిపోయుండేవి. ఎంత సెర్దల్యాకపోతే అన్ని సింతబ్రర లిరిగేంత సదువు జెప్తాడు మల్లి! ఊళ్ళో సలుగురికే నాలు గచ్చరం ముక్కలు రావడానికి ఆయిన గట్టి పునాది యేసినోడు, ఎప్పటికీ దండం బెట్టుకొంటా వుండాల.

మొట్టమొదుట ఆయన సదువుజెప్పడానికి వొచ్చేతలికి మూతి మీన ముశాలు గూడా సరిగా మొల్సలా. ముశాలు రాని ఆయన సదువు జెప్తాంటే, మూరెడు ముశాలు తీర్సమొగోళ్ళు ఓనమాలు నేర్సుకొన్నారు. అప్పటికింగా ఆడోళ్ళు బల్లో కొచ్చేది తెల్దు. అంతంతోళ్ళకు సదువుజెప్పాలన్నా, వాళ్ళనేమన్నా అనాలన్నా అయ్యవారికే బయమై, గుండెకాయ లొటలొటమని కొట్టుకొనేదంట. వాళ్ళ ముశాల్దిక్కూ, మొగాల్దిక్కూ మూస్తానే సదువు జెప్పడమట్టబోనిచ్చి ఆయినకొచ్చిన సదువే మర్సిపోయేవాడంట. అయితే, వాళ్ళ మ్యాత్రం పాపం పసిపిల్లోల్లాల, సరకసోని కొరడా మూసి బయపడే ఏనిగలమ్యాద్రి అయ్యవారి సింతబ్రర మూసి బయప డేవాళ్ళు. అలవాటుకొద్దీ ఒక సేత ముశాల్దువ్వుకొంటానేవున్నా, యింగో సేత యిన యంగా యిసికలో అచ్చరాలు దిద్దుకొన్నారు. వాళ్ళంత బయపడ్తావున్నా, వాళ్ళ పెద్దోళ్ళు సేల కాడికో, కల్లంకాడికో బోతా తొంగిసూసి, "అయ్యా, మావాన్ని బాగా తన్నయ్యా, ఎప్పటి కప్పుడు వొప్పజెప్పేట్టు తన్ను" అనేవాళ్ళు. ఒక్కొక్క పారయితే వాళ్ళకు రోంతవుసి దొరికినప్పుడు, బల్లోకొచ్చి కూచ్చోని "అయ్యా, మావానికి తొందరగా సదువొచ్చేట్టు తన్నయ్యా, నేమం దాలే నీకేం బయం లేదు" అంటూ ఆన్నే నిలబడుకోని, అయ్యవార్చేత వాళ్ళ పిల్లోళ్ళను బలంతంగా తన్నిమ్పుకోని, అప్పుడు పోయేవాళ్ళు.

మొట్టమొదుట, పాపం కొట్టడానికి అయ్యవారి సేతిలో యేమీ లేదే అని, సింతబ్రర తెచ్చిచ్చింది పెద్దోళ్ళే. అవతల అయ్యవారే సొంతంగా సింతబ్రరలు తయారుసేసి తెమ్ముకోబట్నాడు. ఒక్క సింతబ్రరసిచ్చేగాక, కోదండం, కోలుకొంకరాయి, తొడపాశం యిట్టా యెన్నో సిచ్చలు యేస్తా సదువు జెప్పడం మొదలుపెట్నాడు. పనుల మీద పోతాండే పెద్దోళ్ళు కోదండంలో వుండే వాన్ని సూసి, 'సదువంటే యిట్ట సెప్పాల'అనుకుంటాపోయేవాళ్ళంట. పెద్దోళ్ళు మెచ్చుకొనే కొద్దీ అయ్యవారు 'యింగా సెర్దగా సదువుజెప్పడం' మొదులుపెట్నాడు. దయ్యం పట్టిందని సెప్పి మంత్రగాడు యెట్ట కొట్తాడో, అట్ట అయ్యవారు వాళ్ళను కొట్టేవాడంట. ఎక్కాల్జెప్తా వుండేది ఏటవుతలికి యినిపిచ్చేదంటగానీ, అట్టగొట్నా యేడ్చేది యెవురికీ యినపడేది గాదంట! ర్యావమూ కొట్నందుకంటే, కొట్తే ఏడ్సకుండా వుండడం పెద్ద బాదయిందంట.

అదో... అప్పుడు జరిగిందే నారాయిన కత. ఒకనాడు పొద్దన్నే అయ్యవారు మాంచి సింతబ్రర సేత బట్టుకోని నారాయిన్ను తనకాడికి పిల్చినాడు. ఆయనట్టా పిలిస్తే పోయి సేయిబట్టాల. తొడపాశం పెడ్తే, యింగ ఆ కాలు అయ్యవారికే యిచ్చేసి, మిగిల్న ఒక్కాలు మీందనే నిలబడుకోనుండాల. నారాయిన అసలే బెదురోడు, సిన్న దెబ్బకే బేరుమనేవాడు. ఏడ్సనిస్తే బాగా ఏడ్సి, ఎట్టనో కట్ట దెబ్బల్తినేవాడుగానీ ఏడ్సగూడ్దుగదా! అందుకని, అయ్యవార్దగ్గిరికి పోకుండా బైటికి పరిగెత్తినాడు. అయ్యవారికింగా ఆగ్గరమొచ్చి, సింతబ్రర పట్టుకోని ఎంటపన్నాడు! నారాయిన ముందు వాళ్ళింటి కాడికి పరిగెత్తి, వాళ్ళవాళ్ళింగా తన్నమంటారు గదాని గ్యాపకమొచ్చి, దిక్కుతెలక అన్నుంచీ సేల ల్లోకి పరిగెత్తినాడు. ఎనకంబడే అయ్యవారూ!

ఇట్ట ముందు నారాయినా, ఎనకాల అయ్యవారూ పరుగెత్తా పొలిమేరదాట్నారు. ఇంగ దొరుకు తాడు లెమ్మని యీయనా, ఎనక్కిపోతాడు గదా అని నారాయినా! సేలల్లో వుండేవాళ్ళంతా మూస్తానే వుండారంట. పొలిమేర దాట్నాక ఎంకన్నపల్లె, కోగటంయిట్టా ఊళ్ళు గూడా దాటిపోతావుండారంట. "యాడికబ్బీ? ఇట్ట పరిగెత్తావుండారు?" అని ఆ ఊళ్ళోళ్ళు యెవురన్నా అడిగితే, "యాడికో నాకేం తెల్సు. అయ్యవారు తరుముతావుండారు, నేను పోతావుండా" అని నారాయిన సెప్పేవాడంట.

ఎండపొద్దు అయిన్దాన ఇద్దరికీ గొంతులెండిపోతావున్నా యెవురూ వోడిపోలేదంట. "ఇంగ సిక్కను గానీ ఎనక్కిపోయ్యా" అని నారాయిన అయ్యవార్ని బంగపడ్తాడంట. "రేయ్, యింగనన్నా సిక్కరా" అని అయ్యవారూ, "నే సిక్కను" అని నారాయినా. "సిక్కినావంటే ఎంకెలిరగ్గొడ్తా" అని అయ్యవారూ, "అందుకే సిక్కను" అని నారాయినా. ఇంత దూరం పరిగెత్తి యిప్పుడెనక్కు పోయేదెట్టా అని అయ్యవారూ, యింత పరిగెత్తినాక అయ్యవారెంతగా కొట్తాడో అని నారాయినా.

"యీడ బుడ్డ వుంది దిగబడ్తాది బ్రదం" అని, "ఆడ ముల్లులుండాయి సూసుకో"మనీ అయ్యవారికి పాపం జాగర్తలు సెప్తానే నారాయిన ముందు పరిగెత్తావుండాడంట. సేలల్లో పన్జేసే వాళ్ళెవురన్నా "బీడీ వుంటే యిచ్చి పరిగెత్తు" అని అయ్యవార్ని అడిగితే "మా అయ్యవారు బీడీల్తాగరు, సక్కకు తిబ్బా" అని నారాయినే సెప్పేవాడంట. "నా మాటిని పోయ్యా, ఎందుకు సెమ?" అని నారాయిన సెప్పినప్పుడల్లా, అయ్యవార్ని నా మాట



వాడివాల్నా, వాని మాట నేనివాల్నా, అని ఆయినకింగా కోపం. ఇట్ట యిద్దరూ తిండీ తిప్పలూ, నీళ్ళూ నిప్పల్ల్యాకుండా పరిగెత్తా, గసొచ్చినప్పుడు రోంత సేపు నిలబడ్తా... కోగటం, సంబటూరు, కల్లూరు దాటేతప్పటికి పొద్దుగూడా వాటారింది.

అప్పటికి వాళ్ళు పెన్న ఇవతలి పక్క ఊళ్ళ మీదుగా పరిగెత్తి, పెన్నలో దిగి అవతలి పక్కకు పోయి మట్టు తిరిగినారన్నమాట! అప్పుడు "రేయ్! పొద్దుగూకుతాంది. మనూరికి మళ్ళు" అని అయ్యవారర్సి సెప్తే, సరేనని నారాయిన ఊరికెదురుగా పెన్నలో దిగినాడు. పొద్దన అయ్యవారు నారాయిన్ను తరుముతాపాయె, ఇద్దరూ యింగా రాలేదని ఊరోళ్ళు మూస్తావుంటే, ఒకరెనక ఒకరు సోలాడ్తా వొచ్చి వాళ్ళ కెదురుగ్గా దెబ్బల్తిన్న కోళ్ళ మాదిరి కూలిపోయిరంట.

వాళ్ళు ఆ ఇద్దర్నీ సేతుల మీన యిండ్లకు మోసకపోతే, అప్పుడు మంచంలో పన్న ఆ ఇద్దరూ మూ్రడొజులు లెయల్యాక పోయిరంట. ●

1. తీరిక 2. వత్తిడి చేసి 3. ఎముక 4. ఆయాసమొచ్చినప్పుడు